473) సాళంగనాట

ప॥ ఇహమెట్టో పరమెట్టో ఇక నాకు। సహజమై హరియే శరణము నాకు ॥

చ॥ చిత్తమిది యొకటే చింత వేవేలసంఖ్య। పొత్తుల హరిదలచ బొద్దులేదు।
జొత్తుల కన్నులు రెండు చూపులైతే ననంతాలు। తత్తరించి హరిరూపు దగ్గరి చూడలేదు ॥

చ॥ చేతు లివియు రెండే చేష్టలు లక్షోపలక్ష। యీతల హరిబూజించ నిచ్చ లేదు।
జాతి నాలిక వొకటే చవులు కోటానుగోటి। రీతి హరినామ ముచ్చరించ వేళ లేదు ॥

చ॥ వీను లివి రెండే వినికి కొలదిలేదు। పూని హరిభక్తివిన బుద్ధి లేదు।
యీనటన శ్రీవేంకటేశు డిటు చూచినను। తానే యేలె నికదడబాటు లేదు ॥